# బుర్రాబాబు బురఖా!

గంటి రమాదేవి

కొత్త ఆవకాయ, గమిడి గేదె గడ్డ పెరుగుతో రెండు వాయిలు లాగించిన బుర్రా బాబు వాలు కుర్చీలో కూర్చుని కునికిపాట్లు పడుతున్నాడు.

దూరంగా పేడ రంగులో ఒక ఆకారం అతని కంట పడింది. బుర్రా బాబు వులిక్కిపడ్డాడు.

"ఈ తిప్పకాయ ఇటే వస్తున్నాడే? కొంపదీసి ఏ అపాయింట్ మెంట్ ఆర్డరో తీసుకువచ్చి కొంప ముంచడు గదా" అనుకున్నాడు.

దగ్గరగా వచ్చాడు చెంగయ్య

"ఏంవోయ్ చెంగయ్యా. నీ పేడ రంగు డ్రెస్ నీ అందాన్ని నీ పేడ రంగు సంచీ నీ గ్లామర్‌నీ పెంచుతోందోయ్. కాని నువ్వు చేసే పనే నాకు నచ్చలేదు. ఇంటర్వ్యూలు, అపాయింట్ మెంట్ ఆర్డర్లు పట్టుకొచ్చి మాలాటి వాళ్ళను దుఃఖసాగరంలో ముంచడం నీకు భావ్యమా?"

"చెంగయ్య ముసిముసిగా నవ్వుతూ ఈసారి బాబుగారు పెద్ద సిక్కులో ఇరుక్కున్నారు. రిజిస్ట్రీ ఉత్తరం. గంట వాయించి ఇది గన్ని అప్పాయిమెంటు ఆర్డరీయోమోనండి బాబు"

బుర్రాబాబు బుర్ర గిర్రున తిరిగి ఆగిపోయింది.

"కొంపముంచావు గదరా చెంగిగా— అది చించి అవతల పడేయ్— అయిదు రూపాయలిస్తా అగ్నెప్పే హేసి..."

"కుదర్దు బాబూ..." ఇది రిజిస్ట్రీ— ఇది చింపేస్తే మీ నాన్న నా వీపు విస్ట్రీ చేస్తారు"

"అవును. ఆయనో చంఢశాసనం ముండావాడు. ఎలాగో ఇన్నాళ్ళు నెట్టుకొస్తున్నాను. ఈసారి నా తాడు పుటుక్కున తెగి ఏ ఉద్యోగపు అగాధంలోనో పడ్డాను కామోసు— అగ్నెప్పే హేసి ఇలా ఇయ్యి— ఉత్తరం— సంతకం ఇదిగో— సరే గాని చెంగయ్యా— ముసలివైనా నీ మీసాలు అద్దిరిపోతున్నాయనుకో. కన్నాంబ బతికుంటే నీ మీస్త్రాల్తో ఓ మంచి సినిమా—"

"బుర్రాబాబూ— ప్రొద్దున్నే గమిడి గేదె గుమ్మపాలు. ఎనిమిదికి నువ్వుల నూనె ఆవకాయ, పెరుగుతో చద్దివణ్ణం, పన్నెండింటికి కాచిన నెయ్యితో భోజనం — ఇతర అధరువులు. మూడింటికి మినపసున్నీ, జంతికలో టీతో ఇక పేకాటలు సాయంత్రం మళ్ళీ మస్తుగా" చెంగయ్య అంటూ వుంటే ఆపి.

"నర్లేవయ్యా! నన్నో సుడిగుండంలో పడేసి, ఒక్క దెబ్బతో ఇవన్నీ లేకుండా చేసి ఈ వుసురు ఊరికే పోదు... మళ్ళీ జన్మలో ఇంకో రంగు యూనిఫాంలో పుట్టి, నిరుద్యోగులకు ఉద్యోగాలు చూపించి వాళ్ళ శాపనార్థాలు పొందు"

ఉక్రోషంగా అన్నాడు బుర్రాబాబు.

రిజిస్టర్ లెటర్ కణకణలాడే పెద్ద రాక్షసి బొగ్గులా వుంది.

ఎలా తప్పించుకోవడం ఈ ఉద్యోగపు అవాంతరం నుంచి.

రెండు క్షణాలాలోచించాడు. బుర్రా బాబు తల కోనసీమ కొబ్బరి కాయంత వుంటుంది. అది పదోవంతు పన్జేసినా చాలు. అయిడియాలే అయిడియాలు...

"అగ్నెప్పేహేసి— అలా చేస్తా" అని ఆ అపాయింట్ మెంట్ కాగితం ముక్కలు చేసి గాలిలోకి వదిలేసి "కృష్ణార్పణం— ఈ ఉద్యోగం వేసిక్కిచ్చే చిరుకామక భగవాన్— ఇది తిరిగి నాకివ్వడానికి ఎటువంటి చెయ్యకు— చెయ్యకు. నా జీవితంలో ఇదొక్కటే నేను కోరుకునేది' ' అని మళ్ళీ నిద్రలోకి జారుకున్నాడు.

నిద్రముహంతో చేసిన ప్రార్థన దేముడు విననట్టున్నాడు.

సాయంత్రానికి దిగాడు... దేముడు కాదు... రాధా రమణ్. బుర్రా బాబు మేనమామ, బొంబాయిలో ఎన్నో ఏళ్ళుగా వుంటూ అప్పుడప్పుడు తన ప్రతాపం చూపించి వెళ్ళిపోతూ వుంటాడు.

"అక్కా అక్కా ఏడీ ఆ వెధవాయ్ బాబు! వాడికి ఉద్యోగం వేయించో వేయించో అని బావ మొత్తుకుంటూంటే సరే మన గుంట వెధవే కదాని దోరగా ఓ ఉద్యోగం వేయించాను. రెండు వేలు జీతం. టైపు చెయ్యాలి ఓ ఆఫీసులో"

బుర్రా బాబు వులిక్కిపడ్డాడు. కసిగా అనుకున్నాడు చెంగయ్యను తలుచుకుని.

"ముసలి మీసాల పేడ రంగు చెంగయ్యా! నువ్వు స్టాంపులు కొట్టుకుంటూ నన్ను డబ్బా కొట్టమని టైపు డబ్బా కొట్టమని బొంబాయి పంపుతావా నీ కాళ్ళు విరగ్గొడతాను మా వీధికొస్తే'

అప్పుడే బుర్రా బాబు తండ్రి ధుమ ధుమ లాడుతూ వచ్చాడు. గుమ్మం వరకు ఆయన మామూలుగానే వున్నాడు. ఇంట్లోకొచ్చే సరికి బొగ్గు రైలింజన్‌లా ధుమధుమ లాడుతాడు. అదో రకం.

"ఏమండీ. మా అన్నయ్య బొంబాయి నుంచొచ్చాడు. మన బాబుకి ఉద్యోగం వేయించాడు. రెండు వేలు జీతం" అంది బుర్రా బాబు తల్లి వంగినంగిగా.

"ఏడీ ఆ రాద్ధాంత రమణ! నేను జీతం ఇంతకావాలని అడిగానా? రెండు వేలు కాదు రెండు రూపాయలిచ్చినా చాలు. ఈ నిరుద్యోగి కుంపటి నా గుండెల మీద తియ్యమని చెప్పావా— అన్నాడు ధుమధుమ కంటిన్యూ చేస్తూ—

'బావగారికి ఎప్పుడూ జోకే! రాధా రమణను రాద్ధాంతం రమణను చేస్తారు. రెండు వేల జీతాన్నిరెండు రూపాయలు చేసారు అన్నాడు.

బుర్రాబాబు బొంబాయి వెళ్ళక తప్పలేదు.

"బావా వీడికి మా ఇంటి కారు షెడ్డులో మకాం. నీకేమయినా అభ్యంతరమా" రాధా రమణ్ అడిగాడు.

"దూడల దొడ్లో అయినా పెట్టు. నాకేమీ అభ్యంతరం లేదు. నీ లంకంత ఇంట్లో వుండనీకు. సుఖాలకలవాటు పడ్డాడు. ఇక అనుభవించనీ. కాని తిప్పి



పంపావో చాలా రాద్ధాంతం అయిపోతుంది'' అన్నాడు ధుమ ధుమ అదే లెవెల్లో మెయిన్ టెయిన్ చేస్తూ బుర్రా బాబు తండ్రి.

* * *

బొంబాయి చేరాడు బుర్రా బాబు ఏడుస్తూ ఉద్యోగంలో చేరాడు ఘోరుమంటూ.

అసలు కథ ఇక్కడే ప్రారంభమైంది. అంటే బుర్రా బాబుకు కష్టాలన్నమాట.

''రాధా రమణ్ మామయ్యకు బొంబాయిలో పలుకుబడి చాలా వుంది. మరి ఎక్కడో బాండూప్‌లో ఉద్యోగం వేయించాడు. తన ఇంటి దగ్గరగా వేయించొచ్చుగా అన్జెప్పేహేపి'' అనుకున్నాడు బుర్రా బాబు.

మొదటి రోజు ఎలక్ట్రిక్ ట్రెయిన్ టిక్కెట్టు తీసుకుని స్టేషను కొచ్చాడు. రైలును చూసి ఒక్క అడుగు వెనక్కు వేసాడు. పీతల గంపలా వుంది రైలు. టకలుకలాడుతూ జనం రైలంతా.

''తప్పుకోండి... తప్పుకోండి... నేను దూరం వెళ్ళాలి.. బొండుప్ చెబితే వివరేం'' అని చిరాకు పడ్డాడు బుర్రాబాబు.

అర నిమిషంలో రైలు వెళ్ళిపోయింది

''ఈ రైలింజన్ డ్రైవర్ మొహం మండా పూర్తిగా ఎక్కకుండా నడిపేసాడేమిటి? ఈ బాండుప్ కాదు కాని ఇది 'బాంబు'ప్‌లా తయారయింది నా ప్రాణానికి'' అనుకున్నాడు.

తిరిగొచ్చేసిన బుర్రా బాబును చూసి అన్నాడు రాధా రమణ్ ''ఏరా! అప్పుడే వచ్చేసావేం?'

''బొంబాయి రైలు డ్రైవర్లకు మర్యాద తెలీదు మామయ్యా– బండి పారిపోయింది అన్జెప్పేహేపి''

''ఒరే బడుద్దాయి! ఇంకో రెండు నిమిషాల్లో మరో రైలొస్తుంది. ఇది మన నిడదవోలు నరసాపురం పాసింజర్ కాదు. వెళ్ళు– వెళ్ళు వెధవకనాని'' అన్నాడు రాధా రమణ్.

బాబు బుర్ర వేగంగా ఆలోచిస్తుంది. ప్రతీ రోజూ ఈ రైల్లోపడి గంటసేపు ప్రయాణం చేసి, అక్కడ ఫ్యాక్టరీలో చేతులు పడేటట్టు టైపు కొట్టాలా– నా వల్లకాదు–

నేను మొగల్తూర్ వెళ్ళిపోతాను– అనుకుని– ఆగిపోయాడు. ఛండశాసన ముండావాడు, గగ్గయ్య గళం, ఎస్వీ ఆర్ బాడీ, సిఎస్ఆర్ కుతంత్రం తెలిసిన సీనియర్ 'బుర్రా'ను తలుచుకుని ఆ విషయం తాత్కాలికంగా ఆలోచించడం మానేసాడు.

''పోనీ రైలు డ్రైవర్‌కు చెబితే? ఆ బాబు కరుణించి తను ఎక్కే వరకూ రైలు ఆపడా?'' అనుకున్నాడు మళ్ళీ.

ఓ రోజు రైలింజను డ్రైవరుసు కలుసుకున్నాడు.

''అయ్యా డ్రైవరుగారూ! మీరిలా నిలబడకుండా రైలు నడిపితే నా లాటి మొగల్తూర్ వాళ్ళేమయిపోవాలి? నేనెక్కే వరకూ ఆపరా'' అన్నాడు జాలి టోన్‌తో.

ఫక్కున నవ్వి ఇంజన్ స్టార్ట్ చేసేసాడు ఆ డ్రైవరు. ఆ రోజు అక్కడ అప్పుడు చూశాడు.

బెన్‌హర్ సినిమాలో ఆఖరి సీన్లోలా, ఉరుములు మెరుపులతో కుండపోతగా ఒక జలపాతంలాంటి అయిడియా వచ్చింది.

వెంటనే బార్బర్ షాపుకెళ్ళి మీసాలు తీసేసాడు. పౌడర్ లిప్‌స్టిక్‌లు పెట్టుకునే కిట్ ఒకటి కొన్నాడు.

ఇంకొక్కటి కొనాలి. 'బురఖా' మనసులో అనుకున్నాడు.

దాంతో తన రైలు సమస్య తీరుతుంది.

మరునాడు...

తల మొహం కప్పేస్తూ

కాళ్ళ వరకు

కవర్ చేస్తూ నల్లటి బురఖా ధరించి సముద్రంలాటి జనప్రవాహంలో వెడుతూ వుంటే రాజుగారికి దారిచ్చే ప్రజల్లా వినయ విధేయతలతో ప్రజలు తప్పుకుంటూ వుంటే చాలా థ్రిల్‌గా వుంది బాబుకు.

స్త్రీలకు మాత్రమే కంపార్టుమెంటులో ప్రవేశించాడు బుర్రా బాబు. సుఖంగా సీటు దొరికింది. ప్రయాణం హాయిగా సాగింది. చక్కటి నిద్ర పట్టింది. మళ్ళీ మొగల్తూర్, పడక కుర్చీ గుర్తుకు వచ్చాయి.

రోజులు ఓ మాదిరి హాయిగా వుండగా—

బుర్రాబాబు బుర్రకు తట్టని అవాంతరం వచ్చిపడింది.

రోజు ఆరు రూపాయలు రానూ పోనూ టిక్కెట్టు పెట్టలేక సీజన్ టిక్కెట్టు తీసుకున్నాడు.

పులిని చూసి పారిపోయే జింకల్లా బురఖా చూసి జనం దూరంగా తప్పుకుంటున్నారు. ఈ పులి గాండ్రించే అవసరమే లేదు.

అన్నీ రోజులు పులివి కావని ఆ రోజే తెలిసింది. బుర్రా బాబుకు. పులిమీద పుట్ర ఓ టికెట్ ఎగ్జామినర్!

అందరి టిక్కెట్లూ తనిఖీ చేస్తూ వస్తున్నాడు యముడిలా.

ఆ టైములో బుర్రా బాబు కళ్ళకు నాచుపట్టిన రాతి గోడల జైలు, గేదె వర్మంతో చేసిన చపాతీలు, బొద్దింకలు పాపం అని వదిలేసిన పాడి కూర గుర్తుకొచ్చాయి. జైలు జీవితం హు.

"దేముడా దేముడా కాపాడు— అయ్యో అయ్యో— ఇప్పుడెలా వీడెవడు ఇప్పుడే రావాలా— దగ్గరకు వచ్చేస్తున్నాడు ఎలా ఎలా?

టక్కున టికెట్ చెక్ చేసేవాడు బుర్రా బాబు ముందు నిలబడ్డాడు.

"ఉద్యోగం ఒక శాపం— బొంబాయి ఒక ప్రత్యేక ఆకర్షణంగా మరో శాపం— ఈ బాండుప్ (బాండుప్) రైలు ఘోరమైన శాపం— నేనే పాపం చేసేను దేముడా?" అనుకున్నాడు బాబు

"టికెట్ ప్లీజ్—" కరుగ్గా అడిగాడు టికెట్ ఇన్స్‌పెక్టర్.

"పాస్" మెల్లిగా వయ్యారలొలకబోస్తూ అన్నాడు బాబు.

"చూపించు—"

బాబు వెతికినట్టు నటించి "అయ్యో ! నేను ఇంట్లో భూల్‌గయా" అన్నాడు.

"క్యా క్యా— కోన్‌సా జుబాన్‌హై"

"తెలుగు — మేరా నావ్ః బుర్రా— ఆ —ఆ — బేగం — ఆంధ్రా"

"ఆప్ మేరా సాత్ ఆనాహోగా" కఠినంగా అన్నాడు టికెట్ ఇనస్పెక్టర్.

"అన్జైప్పేహేసి — ఎందుకూ?" అనుకోకుండా బుర్రా బాబు డబ్బాలో గురకరాళ్ళు నేల మీద రాసే ఇనుప వూసల శబ్దాల తాలూకు మాటలొచ్చేసాయి.

రైలు ఆగింది.

'ఛలో ఉతరో— సాలా— లేడీ కంపార్ట్‌మెంటు మే బురఖా దాల్కే" టికెట్ ఇనస్పెక్టర్ తిడుతున్నాడు.

"మెల్లగా అనవయ్యా బాబూ! ఈ కంపార్ట్‌మెంట్‌లో మిగిలిన ఆడవాళ్ళకు తెలిస్తే నా వీపు విమానం మోత — అప్పుడు వే వేసేది రైలు కూత" అన్నాడు బాబు.

బాబును ఆ ఇనస్పెక్టర్ మధ్యలో దింపేసాడు.

"నా వెనకాలే రా! గొడవ చేస్తే ముక్కలిరగతంతాను. ముసుగెత్తి నీ ముఖం చూపించు హిందీలో అన్నాడు ఇనస్పెక్టర్.

రైలు వెళ్ళిపోయేంతవరకు అక్కడే వున్నారిద్దరూ.

"తప్పయిందండీ— ఏదో సీటు కోసం— నేనసలే బద్దక్ — బద్దకర్ — బద్దకిస్ట్ నండీ— మాది మొగల్తూరండీ. మాకు గేదెలున్నాయండి. వాటి పెరుగు కమ్మగా వుంటుంది. మా నాన్న చాలా స్ట్రిక్ట్ అంటే— మా అమ్మ సున్నుండలు బాగా చేస్తుందండి. ప్రాధేయ పడుతున్నాడు.

"షటప్— నీకు ఇరవై ఏళ్ళు కఠిన కారాగార శిక్ష పడుతుంది.

"ఇరవై ఏళ్ళా— ఇదేం రూలురో దేముడో"

లేపోతే ఇరవై వేలిచ్చుకో— ఏడవకు.

"ఇదెక్కడ అన్యాయమండీ నా జీతం నెలకు రెండు వేలు"

"హవ్ః జానాహై— ఇచ్చుకో"

బుర్రా బాబు బుర్ర గజిబిజిగా అయిపోతుంది.

"ఏక్చుయల్లీ మా మామయ్య చాలా ఇన్‌ఫ్లుయన్సండీ ఆయన రాధా రమణ్ అని — కాంట్రాక్టర్" పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడు బాబు.

రాయిలా అయిపోయాడు రైల్వే ఉద్యోగి. అవాక్కయి నిలబడిపోయాడు. బెలూన్ గాలి తీసేసిన తర్వాత తిత్తిగా మారినట్టు తిత్తిలా మారాడు.

'రాధా రమణ్'


'అవును'

"బాబూ— నువ్వే నువ్వే కావాలి. ఇన్నాళ్ళ నా శ్రమ ఫలించింది. అయ్యో! ఎంతదృష్టం— అంటూ బాబు కాళ్ళు పట్టుకున్నాడు ఎగ్జామినర్.

అంతవరకు హిందీలో మాట్లాడిన టిక్కెట్ ఇనస్పెక్టర్ తెలుగులో లంకించుకునే సరికి బిత్తరపోయాడు. బెదిరిపోయాడు. కాళ్ళు పట్టుకున్నాడేమిటి!

ఆ తరువాత ఏకధాటిగా అయిదు నిమిషాలు మాట్లాడాడు రైల్వే ఉద్యోగి.

ఒక్కో నిమిషంలో ఒక్కో అడుగు పెరిగిపోయాడు బుర్రా బాబు ఛాతీ పొంగించాడు.



### వినాలి

"పెళ్ళాం చెబితే వినాల్సిందే. తెల్సిందా?" కస్సుమంది భామ.

"ఎవరి పెళ్ళాం?" అంటూ సందేహంగా అడిగాడు మొగుడు.

—రవిభాను (తుని)

"ఒరే! ఇందాకటి నుంచి ఏదో. ఎగిరిపోయావ్ ఇరవై ఏళ్ళు శిక్షన్నావ్! ఇరవై వేల రూపాయలన్నావ్!"

కన్నీళ్ళతో అన్నాడు టిక్కెట్టు ఇనస్పెక్టర్ "అవేం వద్దు బాబూ"

"నా పేరు కూడా తెలుసేసుకున్నావన్నమాట నీకు కావలసింది ఇల్లేగా. మా మామయ్యకు చెప్పి ఇప్పిస్తాను " అన్నాడు ధీమాగా.

"మీ పేరు బాబా సార్— సార్ మీరు మీ బురఖాతో నిరాటంకంగా ప్రయాణించండి సార్— నేను అడగను

"అలా రా దారికి— నీకు బొంబాయిలో ఇల్లు దొరకకపోవడం నా అదృష్టం. అదీ నా చేతిలో వుండడం నీ అదృష్టం. ఇంతకీ ఏం చేస్తూ వుంటావోయ్ — అన్జైప్పేహేసి" బాబు విలాసంగా అడిగాడు.

టికెట్ ఇనస్పెక్టర్ "సార్ మీకో విషయం చెప్పనా" అన్నాడు.


"చెప్పుకోవోయ్" గర్వంగా అన్నాడు బుర్రా బాబు.

"నా కేసు మీ బురఖా లాటిదే. బొంబాయి రైళ్ళలో అవస్థలు పడలేక నేను రైల్వే ఉద్యోగి డ్రెస్‌లో తిరుగుతూ వుంటాను.

దబ్బుమన్న శబ్దం విని కంగారుగా చుట్టూ చూసాడు ఆ ఉద్యోగి.

బుర్రా బాబు నేలమీద పడున్నాడు— ఫుల్ బురఖాతో.

*




### టిట్ బిట్



శనిగ్రహం, సూర్యుని చుట్టు ఒకసారి ప్రదక్షిణం చేయటానికి ఎంత కాలం పడుతుంది?

29.5 సంవత్సరాలు.

—ప్రసాద్ పాతూరి

